అమిరెడ్డి పద్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్‌రావు, విజయసింహారెడ్డి, నాయకులు

మాజీ ఉప సర్పంచ్ కుటుంబానికి పలువురి పరామర్శ

మిర్యాలగూడ, ఏప్రిల్ 4: వేములపల్లి మాజీ ఉప సర్పంచ్ అమిరెడ్డి పద్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, తిప్పన విజయసింహారెడ్డితో కలిసి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పద్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బైరం సంపత్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, నిమ్మల నవీన్‌రెడ్డి, ఆంగోతు హతీరాంనాయక్, కట్టా మల్లేశ్‌గౌడ్, జెర్రిపోతుల రాములుగౌడ్, సోము సైదిరెడ్డి, మందడి సైదిరెడ్డి, కుందూరు వీరకోటిరెడ్డి, బాల సత్యనారాయణ, గౌరు శ్రీనివాస్ ఉన్నారు.

రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకోవాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ సిటీ ఏప్రిల్ 4 : రాజీవ్ యువ వికాస పథకం కోసం అర్హులైన యువత దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. షెడ్యూల్‌కులాల కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కనగల్ మండలం జీ.ఎడవల్లి గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకంపై నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. అత్యంత వెనుకబడిన జీ.ఎడవల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తాను దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం కోసం ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ పథకం ద్వారా రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం పొందేందుకు వీలు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యూనిట్లకు కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు మళ్లీ ప్రత్యేకించి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ఆమె గ్రామ చెరువును పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మాన్యానాయక్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్‌రెడ్డి, గిరిజన సంక్షేమ అధికారి రాజ్‌కుమార్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవయ్య పాల్గొన్నారు.

బైక్‌లు చోరీ చేస్తున్న నిందితుల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన ఎస్పీ శరత్‌చంద్ర పవార్

పోలీసులు స్వాధీనం చేసుకున్న బైక్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ

నకిరేకల్, ఏప్రిల్ 4 : బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి 24 బైక్‌లు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం నకిరేకల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వివరాలను వెల్లడించారు. నకిరేకల్‌లో వరుస బైక్ దొంగతనాలు జరుగుతున్నందున డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో సీఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీకసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గురువారం నకిరేకల్‌లో తనిఖీలు చేపట్టారు. ఇందిరాగాంధీ సెంటర్‌లో తనిఖీలు నిర్వహిస్తుండగా నకిరేకల్ పట్టణానికి చెందిన పాలడుగు అశోక్, నార్కట్‌పల్లి మండలం అక్కెనపల్లికి చెందిన ఏర్పుల పరుశురాములు, తిరుమలగిరికి చెందిన బోడ సాయిరాం రెండు బైక్‌లపై తిప్పర్తి రోడ్డువైపు వెళ్తుండగా పోలీసులు ఆపి తనిఖీలు నిర్వహించారు. వారి బైక్‌లకు సరైన పత్రాలు, నంబర్ ప్లేటులేక పోవడంతో అదుపులోకి తీసుకొని విచారించడంతో తాము బైక్‌ల దొంగతనాలు చేస్తున్నట్లు ఒప్పుకున్నారు. వారు నకిరేకల్‌లో 9, సూర్యాపేటలో 1, చౌటుప్పల్‌లో 1, హయాత్‌నగర్‌లో 3, వనస్థలిపురంలో 1, ఎల్‌బీనగర్‌లో 5, చైతన్యపురిలో ఒక బైక్ దొంగిలించారు. హోటళ్లు, బార్లు, ఇండ్ల ముందు నిలిపి ఉంచిన బైక్‌లను వీరు పాత తాళం చెవితో లాక్ ఓపెన్ చేసి ఎత్తుకెళ్లేవారని తెలిపారు. పరుశురాములు, సాయిరాంలు 11 బైక్‌లను తెలిసిన వారికి అమ్ముకున్నారని, మిగిలిన 13 బైక్‌లను నిర్మాణంలో ఉన్న పాలడగు అశోక్ ఇంటి వెనుక దాచి పెట్టినట్లు పేర్కొన్నారు. ముగ్గురు నిందితుల నుంచి 24 బైక్‌లను, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న ఎస్ఐ లచ్చిరెడ్డి, కానిస్టేబుల్స్ వై.వెంకటేశ్వర్లు, ఎం.శ్రీను, వి.సురేశ్, డి.శ్రీకాంత్‌ను ఎస్పీ అభినందించి రివార్డులు అందించారు.

గ్రంథాలయంలో అన్నదానం

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్4: లయన్స్ క్లబ్ మిర్యాలగూడ, రైస్‌మిల్లర్స్ సహకారంతో పట్టణంలోని మేరెడ్డి స్మారక గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు శుక్రవారం అన్నదానం చేశారు. మిర్యాలగూడ సబ్‌కలెక్టర్ అమిత్ నారాయణ్ ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిబాబు, లయన్ కర్నాటి రమేశ్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లింగయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వం పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించాలి

- బీసీ విద్యుత్ ఉద్యోగులు

మాట్లాడుతున్న బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 4: పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు, ఉత్తమ విద్యా అవకాశాలు ఉచితంగా అందించాలని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేశ్ అన్నారు. శనివారం వారు పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, వాటితో విద్యావైద్యం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పన్ను మినహాయింపు ఇవ్వాలన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు పున్నా రాములు, నిగడాల లింగయ్య, తిరందాసు వేణుగోపాల్, పిల్లలమర్రి రవికుమార్, మిర్యాల వినోద్, చిలుకూరు నరేశ్, గుండా హనుమంతరావు, నరసింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE
PRL.SENIOR CIVIL JUDGE RANGA
REDDY DISTRICT AT: L.B. NAGAR
I.A.No. 878 of 2018
in
O.S.No.1886 of 2018
Between:
Ch. Saidulu & another ...Petitioners/Plaintiffs
AND
Pulagam Venkata Satyanarayana Reddy & 12 others ...Respondents/Defendants
To
1. Nannuru Neeraja, W/o N. Venkat Reddy, R/o H.No. 8-3-105/1,Peddabanda, Nalgonda District. (D-5)
You are hereby informed that the Petitioners/Plaintiffs had instituted the above suit against you i.e., Respondents/Defendants No.5,7&11 and other ten persons, seeking for the relief of declaration of title and Perpetual Injunction and Recovery of possession & declaration of Regd. Instruments as null & void and not binding on them pertaining to the property therein along with the above petition vide I.A.No.878/2018 seeking for the relief of restraining you and other respondents/defendants from changing the physical features of the Petition Schedule-C,D&E Properties which are part and parcel of the suit Schedule-A&B Properties till the disposal of the above suit. The Notices were also sent to you to the above said address several times in the above Petition from the above said Hon'ble Court, but they could not be served on you. Hence, you are hcrcby informed that the above petition/suit is stood posted to 08.4.2025 for your appearance either personally or through your counsel and as such you are hereby intimated to appear before the above said court at 10.30a.m., on 08.4.2025, without fail. If you don't attend the case on that date, the said petition/suit will be decided in your absence. Hence this Notice.
By order of the Court
Sd/- (Gajjala Venkata Reddy), Advocate
Plot No. 80/D, Road No. 3, Green Hills Colony, Kothapet, Hyd-500102, Mobile: 9989286688

సాగర్‌లో కిడ్నాప్ అయిన వ్యక్తి హత్య

నందికొండ, ఏప్రిల్ 4 : నాగార్జునసాగర్‌లో బుధవారం కిడ్నాప్ అయిన వ్యక్తి హత్యకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. మాచర్ల మండల పర్యామల గ్రామానికి చెందిన హరిచంద్ర గ్రామంలో కొంత మందితో ఘర్షణల నేపథ్యంలో కొంత కాలంగా నల్లగొండ జిల్లా కనగల్‌లో నివాసముంటున్నాడు. బుధవారం పింఛన్ తీసుకోవడానికి నాగార్జునసాగర్ మీదిగా సొంత గ్రామానికి వెళ్తుండగా ప్రత్యర్థులు అతడిని సాగర్‌లో కిడ్నాప్ చేసినట్లు అతడి భార్య నిర్మల గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అనుమానితురాలుగా భావించిన కోటమ్మను విచారించగా హరిచంద్రను హత్య చేసినట్లు తెలిపిందన్నారు. కోటమ్మ తెలిపిన వివరాల ప్రకారం హరిచంద్ర మృత దేహాన్ని గుర్తించామని, హత్య చేసిన నిందితులు పరారీలో ఉన్నారని తెలిపారు. వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

సుప్రీం కోర్టు తీర్పుపై ఎంజీయూలో సంబురాలు

ఎంజీయూలో స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేసుకుంటున్న విద్యార్థులు

రామగిరి, ఏప్రిల్ 4 : హెచ్‌సీయూలో 400 ఎకరాల భూములపై సుప్రీం కోర్టు స్టే ఇవ్వడాన్ని హర్షిస్తూ శుక్రవారం ఎంజీయూలో బీఆర్‌ఎస్‌వీ ఆధ్వర్యంలో వర్సిటీ ఆర్ట్స్ బ్లాక్ వద్ద స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకుడు వాడపల్లి నవీన్ మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. విద్యార్థుల హక్కులు, హెచ్‌సీయూలోని భూమిని కాపాడేందుకు తమ పోరాటం విజయవంతమైందని, ప్రభుత్వ అన్యాయ విధానాలను ఎదుర్కొనేందుకు ఇలాగే నిలబడాలని విద్యార్థులను కోరారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులందరూ ఏకమవుతారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌వీ నాయకులు మాచర్ల సుధీర్, మహేశ్, పత్తిపాటి వంశీ, ఝాన్సీ, అరుణ, అలేఖ్య , వర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

టీసీసీ కోర్సుకు దరఖాస్తు చేసుకోవాలి : డీఈఓ

రామగిరి, ఏప్రిల్ 4: టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సు వేసవి శిక్షణకు ఈ నెల 29లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని డీఈవో భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మే 1 నుంచి జూన్ 11వరకు నల్లగొండలోని డైట్ స్కూల్లో శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, కర్నాటక్, హిందూస్తానీ మ్యూజిక్, ఫుడ్ కోర్సుల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. అర్హులైన వారు www.bse.telangana.gov.in లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు డీఈఓ ఆఫీస్‌లోని పరీక్షల విభాగంలో సంప్రదించాలని సూచించారు.

రాములమ్మ కుటుంబానికి భాస్కర్‌రావు పరామర్శ

దామరచర్ల, ఏప్రిల్ 4: మండలంలోని బొత్తలపాలెం గ్రామానికి చెందిన చెన్ను రాములమ్మ(85) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు గ్రామానికి వెళ్లి రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు వీరకోటిరెడ్డి, ఆంగోతు హతీరాం, సోము సైదిరెడ్డి, బాల సత్యనారాయణ, రామిరెడ్డి, వెంగళ్‌రెడ్డి, నాగిరెడ్డి, వీరారెడ్డి ఉన్నారు.

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్‌డెస్క్

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్4: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే వారి కోసం మిర్యాలగూడ మున్సిపాలిటీలో హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహ్మద్‌యూసుఫ్ తెలిపారు. శుక్రవారం హెల్ప్ డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ పథకానికి సంబంధించి ఏవైనా సమస్యలుంటే హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

సన్న బియ్యం పంపిణీ ప్రారంభం

వేములపల్లి, ఏప్రిల్ 4: రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యం పథకాన్ని శుక్రవారం మండలంలోని ఆమనగల్లు, లక్ష్మీదేవిగూడెం గ్రామాల్లో తాసీల్దార్ పుష్పలత ప్రారంభించారు. కార్యక్రమంలో పత్తిపాటి స్వరాజ్యం, వల్లంపట్ల ప్రవీణ్, పిల్లల సందీప్ డీలర్లు పాల్గొన్నారు.

దామరచర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

దామరచర్ల, ఏప్రిల్ 4: మండల కేంద్రంలోని సబ్‌మార్కెట్ యార్డులో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పీఏసీఎస్ సీఈఓ పోలు వెంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ పార్వతి పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయ షాపుల నిర్వహణకు టెండర్లు

నల్లగొండ సిటీ, ఏప్రిల్ 4 : కనగల్ మండలం దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద పలు షాపులను సంవత్సరం పాటు నిర్వహించేందుకు శుక్రవారం ఆలయ ఆవరణలో అధికారులు టెండర్లు నిర్వహించారు. కొబ్బరి చిప్పల సేకరణను రూ.5.40 లక్షలకు త్రిపురారం గ్రామానికి చెందిన సాంబయ్య, వాహనాలకు బొట్టు పెట్టే హక్కును రూ.6.90లక్షలకు కాసర్ల వెంకటమ్మ దక్కించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ జిల్లపల్లి జయరామయ్య, ఇన్‌స్పెక్టర్ సుమతి, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నందికొండ, ఏప్రిల్ 4 : పైలాన్‌కాలనీలోని ఎండీ టైప్ కాలనీలో నివాసముంటున్న చోడిపల్లి దేవుడు(45) శుక్రవారం తన నివాసంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చేపలవేటతో జీవనం సాగిస్తున్న దేవుడికి భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. అతడి భార్య మూడు సంవత్సరాల క్రితం అతడిని వదిలేసి వెళ్లింది. అప్పటి నుంచి తన తల్లితోనే ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మనస్తాపానికి గురై ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంపత్‌గౌడ్ తెలిపారు.

నిడమనూరు ఎస్ఐగా సురేశ్



నిడమనూరు, ఏప్రిల్ 4 : నిడమనూరు ఎస్ఐగా ఉప్పు సురేశ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న గోపాల్‌రావును హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయగా నకిరేకల్‌లో ఎస్ఐగా ఉన్న సురేశ్‌ను నిడమనూరుకు బదిలీ చేశారు.

బీఆర్‌ఎస్ నేత కుటుంబానికి ఎమ్మెల్సీ కోటిరెడ్డి పరామర్శ

నాగిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి

గుర్రంపోడ్, ఏప్రిల్ 4: మండలంలోని వద్దిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మేకల నాగిరెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శుక్రవారము గ్రామానికి వెళ్లి నాగిరెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చింత రెడ్డి యాదగిరిరెడ్డి, రాష్ట్ర ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మునుకుంట్ల రాజేశ్‌రెడ్డి, మండల నాయకులు కూనూరు సైదిరెడ్డి, వేముల యాదయ్య, మేకల కోటిరెడ్డి, నల్ల శ్రీరాములు, ఆవుల కుమార్‌యాదవ్, వద్దిరెడ్డి సురేశ్‌రెడ్డి ఉన్నారు.

దివంగత కానిస్టేబుల్ నాగరాజుకు నివాళి

నాగరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న పోలీసులు

కట్టంగూర్, ఏప్రిల్ 4 : పదేండ్ల క్రితం సిమీ ఉగ్రవాదుల కాల్పుల్లో మృతి చెందిన కానిస్టేబుల్ చెవుగోని నాగరాజు వర్ధంతిని శుక్రవారం మండలంలోని అయిటిపాముల గ్రామంలో నిర్వహించారు. పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు, కుటుంబ సభ్యులతో కలిసి నాగరాజు విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ మునాస సత్యనారాయణ మాట్లాడుతూ పోలీస్ అమరుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, పెద్ది సుక్కయ్య, చౌగోని నాగరాజు, లతీఫ్‌ఖాన్, సున్నపు సైదులు, రహీం, శ్యాంసుందర్, రాములు, నర్సింహ, లింగయ్య, రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కట్ట అనంతరెడ్డి


అసోసియేషన్ కార్యవర్గాన్ని అభినందిస్తున్న న్యాయవాదులు

రామగిరి, ఏప్రిల్ 4: నల్లగొండ బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా సీనియర్ న్యాయవాది కట్ట అనంతరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మంద నగేశ్ ఎన్నికయ్యారు. అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో కట్ట అనంతరెడ్డి 149 ఓట్లు రాగా మరో అభ్యర్థి సతీశ్‌కుమార్‌కు 134 ఓట్లు వచ్చాయి. ఉపాధ్యక్షులుగా ఎం.నాగిరెడ్డి, పెరుమాళ్ల శేఖర్, సహాయ కార్యదర్శిగా ఎండీ. ఫెరోజ్, కోశాధికారిగా బరిగల నగేశ్, క్రీడల కార్యదర్శిగా జీఎన్ శివప్రసాద్, సాంస్కృతిక కార్యదర్శిగా బొమ్మరగోని వెంకన్న, గ్రంథాలయ కార్యదర్శిగా బి.మధు, సభ్యులుగా జనిగల రాములు, నిరుడు చక్రవర్తి, కీసరి శ్రీనివాస్‌రెడ్డి, కొండ శ్రీను, ఈటల వెంకట్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా జి.వెంకటేశ్వర్లు, ఎ.వెంకట్‌రెడ్డి, సయ్యద్ జమీల్ వ్యవహరించారు.

మిల్లులకు వచ్చే ఆంధ్రా ధాన్యాన్ని నిలువరించాలి

- రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు

ఆంధ్రా లారీల వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 4: మిర్యాలగూడ పరిసర ప్రాంతాల రైస్ మిల్లులకు ఆంధ్రప్రదేశ్ నుంచి ధాన్యం లారీల్లో వస్తున్నదని, దాంతో మిల్లర్లు ఇక్కడి రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి శివారులోని రైస్ మిల్లుల వద్ద రైతులతో కలిసి ఆంధ్రా లారీల ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ నుంచి వస్తున్న ధాన్యాన్ని అధికారులు నిలువరించాలని డిమాండ్ చేశారు. జిల్లా రైతుల ధాన్యానికి పచ్చగింజ, తాలుగింజ ఉందని, తేమ శాతం అధికంగా ఉందని మిల్లర్లు కొర్రీలు పెడుతూ రూ.2100 నుంచి రూ.2200 వరకు మాత్రమే ధర చెల్లిస్తున్నారని ఆరోపించారు. మిల్లర్లు రైతులకు మద్దతు ధర అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

- డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శేఖర్‌రెడ్డి

హాలియా/నల్లగొండ రూరల్, ఏప్రిల్ 4 : రైతులు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి కోరారు. అనుముల మండలం పులిమామిడి, శ్రీనాథపురం, రామడుగు, నల్లగొండ మండలంలోని తొరగల్, ఎం.దుప్పలపల్లి, నర్సింగ్ భట్ల, కుదావన్‌పూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం అరుణ్‌కుమార్, ఏపీఎం కళావతి, సీసీ సైదయ్య, ఏఓ సరిత, రైతులు, నల్లగొండ మండలంలో ఆర్డీఓ అశోక్‌రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, ఏపీఎం వినోద, ఏఓ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

మాటూరు విద్యార్థులకు గురుకులంలో సీట్లు


విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈఓ రవినాయక్

త్రిపురారం, ఏప్రిల్ 4: మండలంలోని మాటూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థులు గురుకులంలో సీట్లు సాధించినట్లు ఎంఈఓ రమావత్ రవినాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగర్ ఎడమకాల్వలో మృతదేహం

త్రిపురారం, ఏప్రిల్ 4: మండలంలోని కంపసాగర్ గ్రామ శివారులో సాగర్ ఎడమ కాల్వలో గుర్తు తెలియని మృతదేహాన్ని శుక్రవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు 25 నుంచి 30 ఏండ్ల మధ్య ఉంటుందని, యువకుడి ఒంటిపై ఎరుపురంగు మొలతాడు ఉన్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. వివరాలు తెలిసిన వారు పోలీసులకు తెలుపాలని సూచించారు.

యాదవుల సంక్షేమానికి కృషి

- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

మాట్లాడుతున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి

చందంపేట(దేవరకొండ), ఏప్రిల్ 4 : యాదవుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలో యాదవ మహాసభ భవనాన్ని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా సామాజికంగా ఎదగడానికి తోడ్పాటు అందిస్తానన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, పీఏసీఎస్ చైర్మన్లు వేణూధర్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జమునామాధవరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆలంపల్లి నర్సింహ, వడ్త్య దేవేందర్‌నాయక్, మాజీ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్, గోవర్ధన్, సుధాకర్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఏఈఓల సంఘం డైరీ ఆవిష్కరణ

రామగిరి, ఏప్రిల్ 4: తెలంగాణ అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్స్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ, క్యాలెండర్‌ను శుక్రవారం మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి నల్లగొండలోని తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాలకూరి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు అభిలాశ్‌రెడ్డి, కార్యదర్శి నవీన్, కోశాధికారి కీర్తన, నాయకులు ముజాహిద్, అబ్దుల్ సత్తార్, విష్ణువర్ధన్‌రెడ్డి, మనీషా, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

చండూరులో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మర్రిగూడ/చండూరు, ఏప్రిల్ 4: షన్ షాపుల ద్వారా పేదలకు అందిస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం చండూరు, నాంపల్లి మండల కేంద్రాల్లోని రేషన్ దుకాణాల్లో పేదలకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అంతకు ముందు బంగారిగడ్డ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, తాసీల్దార్ దశరథ, ఎంపీడీఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ మున్వర్‌అలీ, నాయకులు పాల్గొన్నారు. నాంపల్లి మండల కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

చిట్యాల :ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నకిరేకల్/చిట్యాల, ఏప్రిల్ 4 : ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం అధికారులను, కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. నకిరేకల్ మండలంలోని కడపర్తి, చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలో ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కడపర్తితో పాటు నెల్లిబండ రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడకుండా టెంట్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, ఏఓ ఎండీ జానిమియా పాల్గొన్నారు.

చిట్యాలలో ఎంపీడీఓ ఎస్‌పీ జయలక్ష్మి, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే బాలూనాయక్

రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

కొండమల్లేపల్లి/పెద్దఅడిశర్లపల్లి, ఏప్రిల్ 4 : గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లిలోని దేవరకొండ రోడ్డులో రూ.15 లక్షల ఎన్ఆర్‌జీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డుల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణూధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, తాసీల్దార్ అన్వర్ హుస్సేన్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లిలో రేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ ఎమ్మెల్యే ప్రారంభించారు. తాసీల్దార్ శ్రీనువాస్, మాజీ ఎంపీపీ వంగాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను వినియోగించుకోవాలి : జీవన్‌రావు

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

నిడమనూరు, ఏప్రిల్ 13 : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని మద్దతు ధర పొందాలని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బీఆర్‌ఎస్ నాయకుడు చిత్రం జీవన్‌రావు అన్నారు. మండలంలోని మారపాక గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మీనారాయణ, బీఆర్‌ఎస్ నాయకుడు గోపు రమణారెడ్డి, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

జీవన నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన

దామరచర్ల, ఏప్రిల్ 4: జీవన నైపుణ్యాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలనీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ సూచించారు. మండలంలోని బొత్తలపాలెంలోని ఆదర్శ పాఠశాలలో జీవన నైపుణ్యాలపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈఓ బాలాజీనాయక్ మాట్లాడుతూ పాఠశాల వాతావరణానికి తగ్గట్టుగా వేషధారణ ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్లు అందజేత

హాలియా, ఏప్రిల్ 4 : అనుముల మండలం చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు శుక్రవారం పాఠశాలకు రెండు కంప్యూటర్లును అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తాము చదువుకున్న బడిని అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన పిల్లలకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోపలాయపల్లి గుట్ట ఆలయ ఈఓగా వెంకట్‌రెడ్డి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 4 : గోపలాయపల్లి గుట్టపై ఉన్న వారిజాల వేణుగోపాల స్వామి ఆలయ ఈఓగా చిట్టెడి వెంకట్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.